

# గెలుపు ధీమాతో 'దేశం' - గుంభనంగా వైసిపి

ఏలూరు,సూర్య బ్యూరో : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు, నరసాపురం పార్లమెంటరీ స్థానాలలో ఈనెల 13వ తేదీన జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఏలూరు జిల్లాలోని పెదవేగి మండలంలో మినహా అంతటా పోలింగ్ నిర్దేశించిన సమయానికి అటు ఇటుగా పూర్తయింది. ఏలూరు పార్లమెంటు పరిధిలోని పెదవేగి మండలంలో లోని కొప్పాక గ్రామంలో మాత్రం సోమవారం రాత్రి 10:30 వరకు సాగింది. ఈ ఎన్నికల్లో ఏలూరు జిల్లాలో83.04 శాతం ఓటింగ్ నమోదయింది. అదేవిధంగా పశ్చిమగోదావరి జిల్లాలో 82.60 శాతం ఓటింగ్ నమోదయింది. కాగా ఏలూరు పార్లమెంటరీ స్థానం పరిధిలో గల 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉంగుటూరు, పోలవరం లో జనసేన, కైకలూరులో, బిజెపి పోటీ చేయగా ఏలూరు ఎంపీ స్థానంతో సహా మిగిలిన నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పోటీ చేసింది. ఇక నరసాపురం పార్లమెంటరీ స్థానం పరిధిలో భీమవరం,నరసాపురం, తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేన పోటీ చేయగా, నరసాపురం పార్లమెంటరీ స్థానం నుండి మరోసారి భారతీయ జనతా పార్టీపోటీ చేసింది. మిగిలిన నాలుగు అసెంబ్లీ స్థానాల్లో టిడిపి పోటీలు దిగింది. ఉండి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎంపీ రఘురామ కృష్ణంరాజు పోటీ చేశారు. అక్కడ వైసీపీ అభ్యర్థిగా పివిఎల్ నరసింహారాజు, తెలుగుదేశం రెబల్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివరామరాజు పోటీ చేశారు. ఈ విధంగా క్షత్రియుల మధ్య రాజకీయం రసవత్తరంగా సాగింది. ఇక రెండు పార్లమెంటరీ స్థానాల్లో పరిస్థితి చూస్తే 4వ తేదీ వరకు ఎన్నికల ఫలితాల కోసం ఉత్కంఠత తప్పని పరిస్థితి. అయితే తెలుగుదేశం పార్టీలోఅటు రాష్ట్రంలో, ఇటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమి విజయకేతనం ఎగురవేస్తుందనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నుండి మా మెజారిటీ ఎంత అని స్పష్టం చేస్తున్నారు. ఈ మేరకు బెట్టింగులు కూడా ప్రారంభించారు.

# ఏపీలో ఆగని గొడవలు
# కొనసాగుతున్న ఘర్షణలు



**● టీడీపీ, వైసీపీ వర్గాల నడుమ దాడులు, ప్రతిదాడులు ● ఎన్నికల సందర్భంగా తలెత్తిన ఉద్రిక్తతలు ● కొన్ని చోట్ల నెలకొన్న హింసాత్మక వాతావరణం ● ఒక్కసారిగా భగ్గుమన్న పాత రాజకీయ కక్షలు**

అమరావతి... ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు ముగిశాయి. పెద్ద ఎత్తున పోలింగ్ నమోదైంది. కానీ ఎన్నికల సందర్భంగా పలు చోట్ల తలెత్తిన ఉద్రిక్తతలు మాత్రం కొనసాగుతున్నాయి. టీడీపీ, వైసీపీ వర్గాల దాడులు, ప్రతిదాడులతో కొన్ని చోట్ల హింసాత్మక వాతావరణం నెలకొంది. పోలింగ్ సందర్భంగా తలెత్తిన గొడవలు, పాత రాజకీయ కక్షలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. పల్నాడులోని సహా పలు ప్రాంతాల్లో గొడవల తాలూకా రియాక్షన్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి.

తిరుపతిలో చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై మంగళవారం దాడి జరిగింది. నానిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ ఘటనలో నాని సొమ్మసిల్లి పడిపోయారు. ఆయన భద్రతా సిబ్బంది గాయపడ్డారు. పద్మావతి మహిళా యూనివర్సిటీలోని స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించేందుకు వెళ్లిన పులవర్తి నాని వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో అక్కడ ఉద్రిక్తతంగా మారింది. ఈ ఘటనలో నాని భద్రతా సిబ్బందికి గాయాలవ్వగా, కారు ధ్వంసమైంది. దాడిని నిరసిస్తూ బాధితులు వర్సిటీ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. 150 మందికిపైగా రాడ్లు, కత్తులతో వచ్చి దాడి చేశారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. దాడి సమాచారం తెలుసుకున్న టీడీపీ కార్యకర్తలు వర్సిటీ ప్రాంగణానికి చేరుకున్నారు. నిందితులు అక్కడే ఉన్నారనే సమాచారంతో గాలింపు చేపట్టారు. దాడి జరిగిన ప్రాంతంలో ఉన్న ఓ కారులో జెండాలు, మద్యం బాటిళ్లు, మారణాయుధాలు ఉండటంతో ఆ వాహనాన్ని ధ్వంసం చేశారు. నిన్న వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ కారుపై దాడి జరగడంతో పరిస్థితులు మారిపోయాయి. రాత్రి నుంచి రామిరెడ్డిపల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

అనంతపురం జిల్లా తాడిపత్రిలో టీడీపీ, వైసీపీ నేతల మధ్య రాళ్ల దాడి జరిగింది. ఘటనలో సీఐ మురళీకృష్ణ గాయపడ్డారు. టీడీపీ నేత సూర్యముని ఇంటిపై వైసీపీ శ్రేణులు రాళ్ల దాడి చేశారు. ఈ దాడికి నిరసనగా పోలీస్ స్టేషన్ సర్కిల్‌లో మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ధర్నా చేపట్టారు. పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల మండలం కొత్తగణేషునిపాడులో పోలింగ్ తరువాత ఉద్రిక్తతలు పెరిగాయి. టీడీపీ కార్యకర్తలు వైసీపీ నేతల ఇళ్లపై దాడులు చేశారు. దీంతో ఆయా కుటుంబాల్లోని మహిళలు రాత్రంతా గుడిలోనే తలదాచుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లిన ఎమ్మెల్యేలు కాసు మహేశ్ రెడ్డి, అనిల్‌కుమార్ బాధితులను పరామర్శించారు. ఎమ్మెల్యేలు వస్తున్నారని తెలుసుకుని టీడీపీ కార్యకర్తలు గ్రామాన్ని చుట్టుముట్టారు. కాసు, అనిల్ కాన్వాయ్‌పై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. దీంతో పరిస్థితి అదుపు తప్పింది. పోలీసులు గాల్లో కాల్పులు జరిపారు. కేంద్రబలగాల సాయంతో ఎమ్మెల్యేల కాన్వాయ్‌ను తరలించారు. పల్నాడులో తలెత్తిన ఘర్షణలపై వైసీపీ నేతలు ఈసీని కలిసి ఫిర్యాదు చేశారు. అధికారులను పెద్ద ఎత్తున మార్చినా.. ఇలాంటి ఘటనలు ఎందుకు జరిగాయని మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు. ఇది పోలీసుల వైఫల్యమని ఆరోపించారు.

మరోవైపు వైసీపీ నేతలు అల్లర్లు సృష్టించి ఈవీఎంలను ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారని ఆరోపించారు టీడీపీ నేత యరపతినేని శ్రీనివాసరావు. దాచేపల్లి మండలంలో పెట్రో బాంబు ఘటన బాధితులను ఆయన పరామర్శించారు. తంగేడ గ్రామంలో వైసీపీ నాయకులు విధ్వంసం సృష్టించారని ఆరోపించారు. ఓడిపోతామనే భయంతో కాసు మహేష్ రెడ్డి అనుచరులు గ్రామంలో పెట్రోల్ బాంబులతో దాడికి తెగబడ్డారని విమర్శించారు. నష్టపోయిన కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందించారు.

పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం వేల్పూరులోనూ ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. రాత్రి పోలింగ్ బూత్‌లో ఇరువర్గాల మధ్య వివాదం తలెత్తడంతో ఘర్షణ మొదలైంది. ఇరువర్గాలు అక్కడికి చేరుకోవడంతో హైటెన్షన్ నెలకొంది. రంగంలోకి దిగిన పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

నంద్యాల జిల్లాలోనూ టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య ఘర్షణ తలెత్తింది. టీడీపీ నేత హరి ఇంటిపైకి వైసీపీ నేత రమేష్ నాయుడు గొడవకు వెళ్లడంతో వివాదం మొదలైంది. హరి లేకపోవడంతో అతడి అనుచరుడిపై వైసీపీ నేతలు దాడి చేశారు. అయితే టీడీపీ నేత బంధువులు తిరగబడి వైసీపీ నేతలపై ప్రతిదాడి చేశారు. కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం రావిచెట్టు సెంటర్ దగ్గర హైటెన్షన్ నెలకొంది. నిన్న రాత్రి వైసీపీ–టీడీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. దమ్ముంటే తేల్చుకుందాం రావాలని ఈరోజు వాట్సాప్ గ్రూపుల్లో ఇరువర్గాలు సవాల్ చేసుకున్నాయి. టీడీపీ–వైసీపీ శ్రేణులు భారీగా చేరుకోవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. స్థానిక ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు సీన్‌లోకి ఎంటరవడంతో ఈ హీట్ మరింత పెరిగింది. గొడవ జరిగే అవకాశాలు ఉండటంతో పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.



## సీఎం జగన్ విదేశీ టూర్‌కు
# సీబీఐ కోర్టు గ్రీన్ సిగ్నల్



అమరావతి : ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విదేశీ పర్యటన కోసం సీబీఐ కోర్టు అనుమతించింది. ఆయన ఈనెల 17 నుంచి జూన్ 1 వరకు యూకే వెళ్లేందుకు సీబీఐ కోర్టును ఇటీవలే అనుమతి కోరారు. కుటుంబంతో కలిసి జగన్ విదేశాలకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది. తాను తన ఫ్యామిలీతో కలిసి జెరూసలేం, లండన్, స్విట్జర్లాండ్ వెళ్లాల్సి ఉందని జగన్ తన పిటిషన్ లో కోర్టుకు తెలిపారు. అంతేకాక, లండన్‌లో తన కుమార్తెలు చదువుకుంటున్నారని.. వారితో కొన్ని రోజులు గడపడం కోసం కూడా అక్కడికి వెళుతున్నట్లు జగన్ చెప్పారు.

**సీబీఐ అభ్యంతరం**

అయితే జగన్ విదేశీ పర్యటన కోసం అనుమతి పిటిషన్ పై సీబీఐ తీవ్రంగా అభ్యంతరం తెలిపింది. జగన్ అక్రమాస్తుల కేసు ఇంకా విచారణ దశలోనే ఉందని.. జగన్ విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వవద్దని సీబీఐ కోర్టులో కౌంటర్ పిటిషన్ వేసింది. అయినా ఇరు వర్గాల వాదనలు విన్న సీబీఐ కోర్టు జగన్ విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది.

# రాష్ట్రమంతా ఫ్యాన్ గాలి



విశాఖపట్నం... రాష్ట్రం అంతా ఫ్యాన్ గాలి బలంగా వీచిందని మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడ్డామన్న సీఎం హామీలను ప్రజలు విశ్వసించారని ఆయన పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆత్మగౌరవం కాపాడారన్న అభిమానం ముఖ్యమంత్రిపై మహిళలలో పెరగడం వల్ల నిన్న ఎద్ద ఎత్తున ఓటింగ్ జరిగిందన్నారు. ఇది నూతన ఒరవడి అంటూ పేర్కొన్నారు. టీడీపీ మోసాలు , కుయుక్తులు చేసిందని ఆయన విమర్శించారు. ల్యాండ్ యాక్ట్‌పై టీడీపీ చేసిన ప్రచారాలను రైతులు నమ్మలేదన్నారు. రాజకీయాల్లో చిత్తశుద్ధి ముఖ్యమని, దానిని చూసే ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు ప్రకటించారన్నారు. విశాఖలో ప్రమాణ స్వీకారం తేదీని ఒకటి రెండు రోజుల్లో ప్రకటిస్తామన్నారు. జగన్ విశాఖలో సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారన్నారు. పండుగ లాంటి వాతావరణంలో ప్రమాణ స్వీకారం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో కూటమి దిగజారిపోయిందని.. ఇది పరాకాష్ట అని పేర్కొన్నారు. కూటమి దౌర్జన్యాలకు పాల్పడితే మేం సంయమనం పాటించామన్నారు. ప్రతిపక్షం చేష్టలు, చేతలు,మాటలు ఎంత రెచ్చగొట్టే విధంగా వున్న సంయమనం పాటించమనేది మా పార్టీ అధ్యక్షుడి ఆదేశమన్నారు. వైసీపీ కార్యకర్తలు సహకరించడంతో మంచి పోలింగ్ జరిగిందన్నారు. 175కి 175 గెలుస్తామని.. ప్రజల నాడి తెలుసు కనుకే మా నాయకుడు ఆ నినాదం తీసుకున్నారన్నారు. హింసాత్మక ఘటనలు ఎవరి మీద జరుగుతున్నాయో చూడాలన్నారు. ఓటమి భయంతో వైసీపీ మీద టీడీపీ దాడులకు తెగబడుతోందన్నారు. జరుగుతున్న దాడులలు చూస్తుంటే ఎవరు ఓటమి భయంతో వున్నారో అర్థం అవుతుందన్నారు. సీఎం విదేశాలకు వెళ్ళాలనేది ఎన్నికల ముందే నిర్ణయం జరిగిందన్నారు. విద్యావ్యవస్థకు సంబంధించిన మీటింగ్ ఒకటి వుంటుందన్నారు. ఎన్నికల ముందు షెడ్యూల్ చెబితే ఎన్నికలకు ముడిపెడతారని ప్రకటించలేదన్నారు. ఏపీలో ఊహించని ఫలితాలు రాబోతున్నాయని చంద్రబాబు చెప్పింది నిజమేనన్నారు. గతంలో వచ్చిన 23 కూడా ఇప్పుడు రావన్నారు.మరోసారి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలన్న ఆత్రూతతో మహిళలు ఓట్లు వేశారని విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ పేర్కొన్నారు.

# ఓటేశాం.. ఇక వెళ్లొస్తాం!




**● సొంతూరు నుంచి పట్నానికి బయల్దేరిన ఆంధ్రా జనం ● వివిధ దేశాల నుంచీ వచ్చేసిన ప్రవాసాంధ్రులు ● టోల్‌గేట్ల వద్ద బారులు బారులుగా వాహనాలు**

అమరావతి : ఓట్ల పండక్కి సొంత ఊరికి వచ్చిన ప్రజలు అదే రోజు సాయంత్రానికి తిరిగి పట్నం బాటపట్టారు. కార్లు, బస్సులు, లారీలు ఏ వాహనం దొరికితే అది పట్టుకొని హైదరాబాద్‌కు బయల్దేరారు. దీంతో హైదరాబాద్ వైపు వచ్చే రహదారుల్లో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా రద్దీ పెరిగింది. ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు టోల్‌గేట్ వద్ద సాధారణంగా రోజుకు 20 వేలకు పైగా వాహనాలు హైదరాబాద్ వైపు వెళ్తుంటాయి. అయితే సోమవారం మాత్రం సాయంత్రం 6.30 గంటలకే వీటి సంఖ్య 35 వేలకు పైగా పెరిగింది. మిగిలిన రహదారుల్లోనూ ఇదే పరిస్థితి. రద్దీ అంతకంతకు పెరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో సోమవారం జరిగిన ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సిటీ నుంచి సుమారు 6 లక్షల మంది ఆంధ్రాకు చేరుకున్నట్లు అంచనా. ఇది ప్రతీయేట సంక్రాంతి సమయంలో ఉండే రద్దీతోపోల్చితే మరింత ఎక్కువేనంటున్నారు అధికారులు. మరోవైపు సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వివిధ దేశాల నుంచీ కూడా ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున ఏపీకి తరలివచ్చారు. మరికొందరైతే 3, 4 నెలలు ముందుగానే సొంతూరుకి చేరుకుని, ముమ్మరంగా ప్రచారంలో పాల్గొన్నారు. కొన్ని చోట్ల సోమవారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరలు బారులు తీరి ఓటేశారు. వీరిలో అధికశాతం మంది సోమవారం సాయంత్రానికే తిరుగు ప్రయాణమయ్యారు.

***42 బస్సుల్లో కదలి వచ్చిన యువత***

తమ ప్రియతమ నేతను ఎన్నుకోవాలన్న దృఢమైన సంకల్పంతో ఐటీ ఉద్యోగులు పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలివచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గానికి చెందిన యువత పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేస్తున్నారు. వీరంతా సోమవారం సొంత ఖర్చులతో 42 బస్సుల్లో వచ్చారు. మలికిపురంలో దిగి.. అక్కడి నుంచి వ్యక్తిగత వాహనాల్లో సొంత ఊళ్లకు వెళ్లిమరీ ఓటేశారు. వీరిలో కొత్తగా ఓటుహక్కు వచ్చిన వారే అధికంగా ఉండటం విశేషం.

# పులివర్తి నాని అన్నతో మాట్లాడాను



తిరుపతిలో టీడీపీ నేత పులివర్తి నానిపై జరిగిన దాడి పార్టీ అగ్ర నాయకత్వాన్ని తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. తాజాగా ఈ అంశంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై వైసీపీ మూక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థలో గెలువు ఓటములు సహజం అని తెలిపారు. కానీ, అపజయం తప్పదనే సంకేతాలతో వైసీపీ తన ఫ్యాక్షన్ విషసంస్కృతికి తెరలేపిందని లోకేశ్ విమర్శించారు. పద్మావతి మహిళా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించేందుకు వచ్చిన పులివర్తి నానిపై వైసీపీ మూక దాడి దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. ఈ ఘటనపై పులివర్తి నాని అన్నతో మాట్లాడానని, గాయపడిని వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించానని లోకేశ్ వెల్లడించారు. పోలీసులు వైసీపీ మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు.

# జగన్ జారీ చేసిన బిల్లులను వెంటనే నిలిపివేయాలి



**● జగన్ చివరి నిమిషంలో సొంత కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు... అడ్డుకోండి ● నిబంధనలకు విరుద్ధంగా బిల్లులు చెల్లిస్తున్నారన్న చంద్రబాబు ● దీనిని తక్షణమే నిలుపుదల చేయాలని గవర్నర్‌కు విజ్ఞప్తి ● బటన్లు నొక్కిన పథకాలను ఇప్పటిదాకా ఎందుకు విడుదల చేయలేదంటూ ఆగ్రహం**

అమరావతి: ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఓ లేఖ రాశారు. అపధర్మ(వైసీపీ) ప్రభుత్వం చివరి నిమిషంలో తన సొంత కాంట్రాక్టర్లకు నిబంధనలకు విరుద్ధంగా బిల్లులను విడుదల చేసేందుకు సిద్ధమైందని.. ఈ బిల్లులను తక్షణమే నిలిపివేయాలని లేఖలో చంద్రబాబు తెలిపారు. లబ్ధిదారులకు చెందాల్సిన నిధులను జగన్ సొంత కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్నారని లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు.

**లేఖలోని అంశాలు ఇవే..**

- రాష్ట్ర ప్రభుత్వం సొంత కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేసేందుకు సిద్ధమైంది. నిబంధనలకు విరుద్ధంగా ఈ బిల్లుల విడుదల జరగబోతోంది.
- కొద్దిరోజుల క్రితం ఎన్నికల కోడ్ ప్రకటనకు ముందు బినామీ కాంట్రాక్టర్లకు, పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేశారు.
- ఎన్నికల కోడ్కు నెలల ముందు డీబీటీ పథకాలకు ముఖ్యమంత్రి అధికారికంగా బటన్ నొక్కినా గడువులోపు లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు.
- ఎన్నికల కోడ్కు ముందే బటన్ నొక్కిన పథకాలకు సంబంధించిన నిధులు ఎందుకు జమకాలేదో చెప్పాలని కూడా కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.
- అప్పులపైనే ఆధారపడి రోజువారీ రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందన్న విషయం మీకు తెలిసిందే.
- ప్రభుత్వ నిర్వహణ కోసం భారత రిజర్వ్ బ్యాంకు, బ్యాంకుల నుంచి తరచూ ఓవర్ డ్రాఫ్ట్‌కు వెళ్లింది.
- పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, పీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి వాటిని కూడా చెల్లించకుండా ప్రభుత్వం బకాయిలు పెట్టింది.
- ఆరోగ్య శ్రీకి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో సేవలు నిలిపేస్తామని ఆస్పత్రి యాజమాన్యాలు చెబుతున్నాయి.
- ఫైనాన్స్ కమిషన్ ద్వారా పంచాయతీ రాజ్‌కు చెందాల్సిన నిధులను సైతం ప్రభుత్వం దారి మళ్లించింది.
- రుణాలు కింద తెచ్చిన రూ.4 వేల కోట్లు, బాండ్ల ద్వారా రూ.7000 కోట్లు ప్రభుత్వం సమీకరించింది.
- ఈ నిధులన్నీ ప్రభుత్వం ఉద్యోగులకు, పంచాయతీలకు, ఆరోగ్య శ్రీ కింద ఆస్పత్రులకు చెల్లించకుండా అనుకూల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు ప్రయత్నం చేస్తోంది.
- రాజకీయ స్వార్థం కోసం చేసే ఇలాంటి పనులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉంది.
- ప్రభుత్వ కుటిల యత్నాలను వెంటనే అరికట్టేందుకు సీఎం జగన్ బినామీ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా మీరు ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలి.
- లబ్ధిదారులకు మేలు చేసే డీబీపీ పథకాలకు నిధులు చెల్లించేలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించాలి.
- ఏపీ గవర్నర్‌కు రాసిన లేఖను కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక ముఖ్య కార్యదర్శికి కూడా చంద్రబాబు నాయుడు జత చేశారు.

# ఇది రాజకీయ ఆర్థిక కుట్ర



అమరావతి : సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా ఆర్‌బిఐ నుంచి రూ. 4 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అప్పు తీసుకువచ్చిందని, ఆ డబ్బును జగన్ రెడ్డి తన బినామీ కాంట్రాకటర్లకు దోచిపెట్టేందుకు కుట్ర పన్నుతున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య మండిపడ్డారు. ఇంతటి రాజకీయ ఆర్థిక కుట్రలో భాగ్యులైన సీఎస్ జవహర్ రెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ సత్యనారాయణలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనాకు వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ...ఏపీఎండీసీ ద్వారా వచ్చిన రూ. 7 వేల కోట్లు, ఇప్పుడు కొత్తగా తీసుకున్న రూ. 4 వేల కోట్లను జగన్ తన సొంత, బినామీ కాంట్రాక్టర్లకు దోచిపెట్టాలనే దుర్మార్గపు ఆలోచన ఇది. సీఎస్ జవహర్ రెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ సత్యనారాయణలు ఇద్దరూ కుమ్మక్కై రాజకీయ ఆర్థిక కుట్రకు పాల్పడుతున్నారు. ఇది ఆర్థిక నేరం. ప్రైవేటు ఆసుపత్రులకు రావాల్సిన ఆరోగ్య శ్రీ బిల్లులు చెల్లించలేదు. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన జీపీఎఫ్, రిటైర్డ్ బెనిఫిట్స్ ఇవ్వలేదు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇవ్వలేదు. పంచాయతీ రాజ్ ఛాంబర్‌కు రావల్సిన సుమారు రూ. 8 కోట్లు ఇంతవరకు ఇవ్వలేదు. మెడికల్ రీఎంబర్స్‌మెంట్ బిల్లులు చెల్లించలేదు. పోలీసులకు రావాల్సిన బకాయిలు ఇవ్వకుండా చాలా ఇబ్బందులు పెడుతున్నారు. ఏం తొందర వచ్చిందని హుటాహుటీన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇప్పుడు చెల్లిస్తున్నారు? పద్ధతి ప్రకారం కాకుండా సొంత కాంట్రాక్టర్లను ఏరికోరి వారికే బిల్లులు చెల్లిస్తున్నారు. ఈ రాజకీయ ఆర్థిక కుట్రలో భాగస్తులైన సీఎస్ జవహర్ రెడ్డిని, ఫైనాన్స్ సెక్రటరీ సత్యనారాయణలపై ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఈ విషయంపై గవర్నర్ గారికి మా అధినేత చంద్రబాబు లేఖ రాశారు. రేపు గవర్నర్‌ను కలిసి జగన్ రెడ్డి ప్రభుత్వం పన్నుతున్న కుట్రపై ఫిర్యాదు చేస్తాం అని తెలిపారు. ఎన్నికల కమిషన్‌ను కలిసిన వారిలో వర్ల రామయ్యతో పాటు మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండూరి అఖిల్ తదితరులు ఉన్నారు.

## ఉమ్మడి జిల్లాల్లో గెలుపు ఓటమిలపై
# ఎవరిది ధీమా వారిదే...!

తిరుపతి : ఉమ్మడి చిత్తూరు తిరుపతి జిల్లాల్లో గెలుపు ఓటమిలపై ఎవరి ధీమా వారిదే అన్న చందాన ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థుల నుంచి వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం. అయితే ఈసారి 2024 సార్వత్రిక నాలుగో విడత ఎన్నికలు ఉమ్మడి చిత్తూరు తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ చెదురు మధురు సంఘటనలు మినహా మిగతా అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిగిందని చెప్పవచ్చు. అయితే ఈ పర్యాయం ఓటర్లు ఎంతో ఉత్సాహంగా ఓట్లు వేసేందుకు ముందుకు రావడం ప్రధానంగా మహిళలు యువత క్యూలైన్లలో గంటలకు వేచి ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకోవడంపై 2024 ఎన్నికలు రానున్న తరాలకు ఓ దిక్సూచిగా కనిపించనున్నాయి. అయితే చిత్తూరు, చంద్రగిరి తిరుపతి జీడీ నెల్లూరు నియోజకవర్గాల్లో తప్ప మిగతా నియోజకవర్గాల్లో ప్రశాంతంగా ఓటింగ్ జరిగింది. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం నుండి గంట గంటకు నమోదు శాతం పెరుగుతూ వచ్చింది. క్యూలైన్లలో 6 గంటలలోపల వచ్చిన ఓటర్లకు ఎన్నికల అధికారులు ఓటు హక్కు కల్పించారు. చివరికి క్యూలైన్లో ఉన్న ఓటర్లకు రాత్రి 9 గంటల వరకు కూడా ఓట్లు వేసుకునే సదుపాయాన్ని కల్పించారు. దీంతో ఓటింగ్ శాతం మరింత పెరిగింది. గత ఎన్నికల్లో అయితే ఎక్కువగా కుప్పం పుంగనూరు తిరుపతి నగరి నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున అల్లర్లు దాడులు జరిగాయి. అంతేకాకుండా దొంగ ఓట్లు ఎక్కువగా వేసారని కూడా ఆయా నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యే అభ్యర్థులు సభలు సమావేశాల ద్వారా చెప్పిన సంఘటనలు అనేకం.అయితే ఈ పర్యాయం పోలీస్ బందోబస్తు పటిష్ట కేంద్ర రాష్ట్ర బలగాల నడుమ ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉమ్మడి చిత్తూరు తిరుపతి జిల్లాల కలెక్టర్లు, జిల్లా ల ఎన్నికల అధికారులు ఆయా జిల్లాల ఎస్పీలు సైనికునిలా పనిచేశారని చెప్పవచ్చు. కనీసం ఒక్క దొంగ ఓటు కూడా వేసేందుకు అవకాశం లేకుండా అధికారులు ఒకపక్క పోలీస్ బందోబస్తు మరోపక్క వెబ్ కెమెరాల ద్వారా ఎక్కడకక్కడ సమాచారాన్ని తెలుసుకుంటూ గట్టి నిఘా ఐదు అంచల పద్ధతి ద్వారా గొడవలను కేంద్ర రాష్ట్ర బలగాలు ఉక్కు పాదంతో అణిచివేశారు అని చెప్పవచ్చు. అయితే ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా ప్రధానంగా మహిళలు యువత ఓట్లు వేయడం వెనుక అసలు ఫలితాలు ఎవరికి అనుకూలంగా వస్తాయో...? ప్రతికూలంగా వస్తాయో...? తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆయా నియోజకవర్గాల అభ్యర్థుల్లో ఒకపక్క గెలుస్తున్నామనిసంతోషం మరోపక్క ఓడిపోతున్నామని విషాదం అన్న రీతిలో వారి ముఖచిత్రాలను బట్టి తెలుస్తుంది. అయితే మేమే గెలుస్తామని వైఎస్ఆర్సిపి అభ్యర్థులు ఒకపక్క, మరోపక్క కూటమి అభ్యర్థులు మేమే గెలుస్తామని ప్రెస్ మీట్ ల ద్వారా మీడియా ఎదుట చెప్పుకోవడం జరుగుతుంది. అయితే దీనికి సంబంధించి ఆయా పార్టీల వ్యవస్థాపక అధ్యక్షులు మాత్రం ఎక్కడ నోరు మెదపలేదు. ఈసారి జరిగిన ఎన్నికల్లో చిత్తూరులో ఓ వైసిపి ఏజెంట్ పై టిడిపి వ్యక్తి కత్తితో దాడి చేసిన సంఘటన, అలాగే చంద్రగిరిలో ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పై టిడిపి మూకలు దాడులు చేసిన వైనం. అంతేకాకుండా తిరుపతి నియోజకవర్గ పరిధిలో పెద్దకావు లేవట్లో దొంగ ఓటర్లు ఓట్లు వేసేందుకు ప్రయత్నించిగా వారిని సిఆర్పి జవాన్లు పట్టుకుని తగిన బుద్ధి చెప్పడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి.. ఈవీఎంలు స్ట్రాంగ్ రూములు చేరిన తర్వాత శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలో మంగళవారం మధ్యాహ్నం ప్రాంతంలో చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పై వైఎస్ఆర్సిపి నేతలు కొంతమంది అల్లరి మూకలు దాడి చేసి పులివర్తి నాని గన్ మాన్ ని కూడా గాయపరిచిన సంఘటనలు, అలాగే రౌడీ మూకలపై గన్ మాన్ రెండు రౌండ్లు గాల్లో గాల్లో కాల్పులు జరిపిన వైనం. అలాగే నిన్న జరిగిన ఎన్నికల్లో గంగాధర నెల్లూరులో కూటమిఎమ్మెల్యే అభ్యర్థి కొంతమంది బౌన్సర్లను పెట్టి వైసిపి నేతలను కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసిన సంఘటన. అలాగే నగరిలో రోజా వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన వారే తనకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని చెప్పిన మాటలు. అంతే తప్ప మరి ఎక్కడ ఉమ్మడి చిత్తూరు తిరుపతి జిల్లాలో ఎక్కడ గాని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిగిందని చెప్పవచ్చు. అయితే గత ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం మరింత పెరిగిందని, తద్వారా ఓ మంచి రాజకీయ భవిష్యత్తుకు వునాది ఏర్పడుతుందని రాజకీయ విశ్లేషకు ల నుంచి వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం. అయితే ఒకపక్క వైఎస్ఆర్సిపి నేతలు మా జగన్ తిరిగి సీఎం అవుతాడని, మరోపక్క కూటమి నేతలు తిరిగి నారా చంద్రబాబు నాయుడు సీఎం అవుతారని చెప్పుకోవడం పరిపాటిగా మారింది. అసలు ఏది నిజం ఏది అబద్ధం అనేది జూన్ 4వ తేదీన సాయంత్రం లోపు వైఎస్ఆర్సిపి, కూటమి నేతల బలబలాలు వారి భవిష్యత్తు ల తో పాటు తలరాతలు కూడా మారనున్నాయి. అయితే 2024 సార్వత్రిక నాలుగో విడత ఎన్నికలు మాత్రం ఏపీ రాష్ట్రంలో కొత్త రాజకీయానికి తెర లేపనున్నట్లు తెలుస్తోంది.

# మూడో రోజూ లాభాల్లో సూచీలు

**సెన్సెక్స్ 328 పాయింట్లు, నిఫ్టీ 113 పాయింట్ల చొప్పున లాభం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రాణించాయి. వరుసగా మూడో రోజూ లాభపడ్డాయి. ఆటో, మెటల్, బ్యాంకింగ్ షేర్లతో పాటు రిలయన్స్ ఇండస్ట్రీస్లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. ముఖ్యంగా ఏప్రిల్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం మదుపరుల్లో కాస్త ఉత్సాహానికి కారణమైంది. దీంతో సెన్సెక్స్ ఓ దశలో 400 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ మళ్లీ 22,200 స్థాయి ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 72,696.72 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమై.. కాసేపటి తర్వాత కోలుకుంది. అనంతరం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 73,286.26 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 328.48 పాయింట్ల లాభంతో 73,104.61 వద్ద ముగిసింది. నిఫ్టీ 113 పాయింట్ల లాభంతో 22, 217.85 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.51గా ఉంది. సెన్సెక్స్లో మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్టీ, జేఎస్డబ్ల్యూ స్టీల్, ఎన్టీపీసీ, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.






## దుబాయ్‌లో అద్భుతమైన మ్యూజియంలు

దుబాయ్లోని విలక్షణమైన మరియు ప్రతిష్టాత్మకమైన మ్యూజియంలలో దుబాయ్ యొక్క గత కాలపు ఆకర్షణీయమైన కథలను పరిశోధించండి, ప్రతి మ్యూజియం దేశాన్ని నిర్వచించే మహోన్నత వారసత్వం మరియు సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ చరిత్రలో ఒక ప్రత్యేకమైన ప్రయాణాన్ని అందిస్తుంది. ఇది చరిత్ర ప్రేమికులు మరియు సాంస్కృతిక అన్వేషకులు తప్పనిసరిగా సందర్శించవలసిన గమ్యస్థానంగా దుబాయ్ ను మారుస్తుంది. **1. మహిళల మ్యూజియం :** దీరాలోని బైట్ అల్ బనాట్లోని ఉమెన్స్ మ్యూజి యంలో ఎమిరాటీ మహిళల గొప్ప చరిత్రను అన్వేషించండి. దుబాయ్ మరియు యుఏఈ లను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన కళాకారులు, కార్యకర్తలు మరియు స్కాలర్లు వంటి ఎమిరాటీ మహిళలను గురించి ఇక్కడ తెలుసుకోవచ్చు. **2. పెర్ల్ మ్యూజియం :** ఈ మ్యూజియం 19వ మరియు 20వ శతాబ్దపు ప్రారంభంలో కీలకమైన వ్యాపారమైన పెర్ల్ డైవింగ్కు నివాళులర్పిస్తుంది. ఇది అరే బియా గల్ఫ్ నుండి ప్రపంచంలోని అతిపెద్ద సహజ ఉప్పునీటి ముత్యాల కలెక్షన్ ను ప్రదర్శిస్తుంది. అద్భుతమైన ఆభరణాలతో పాటు, ఈ మ్యూజియం విలువైన ముత్యాలను కోయడానికి మరియు రవాణా చేయడానికి డైవర్లు మరియు నావికులు ఉపయోగించే సాధనాలను ప్రదర్శిస్తుంది. **3. కాఫీ మ్యూజియం :** దుబాయ్లోని కాఫీ మ్యూజియంలో కాఫీ చరిత్రను అన్వేషించండి మరియు తాజాగా తయారుచేసిన కాఫీ ఆస్వాదించండి. అరబిక్ సంస్కృతిలో కాఫీ ఒక ముఖ్యమైన స్థానాన్ని కలిగి ఉంది. కాఫీ మ్యూజియం దుబాయ్ , ప్రపంచ కాఫీ సంస్కృతి మరియు అరబిక్ సంప్రదాయాలను వేడుక చేస్తుంది. **4. యాంటిక్ మ్యూజియం :** దుబాయ్లోని యాంటిక్ మ్యూజియం స్టోర్ మరియు మ్యూజియం యొక్క సమ్మేళనం, ఇది పురాతన వస్తువులు, హస్తకళలు, సిరామిక్స్, సావనీర్లు మరియు మరిన్నింటితో సహా ప్రత్యేకమైన వస్తువులను ప్రదర్శిస్తుంది. మహిళలు సృష్టించిన కళాఖండాల కోసం అతిపెద్ద గమ్యస్థానంగా కూడా ఇది ప్రసిద్ధి చెందింది. **5. మ్యూజియం ఆఫ్ ది పోయెట్ అల్ ఓకైలీ :** మ్యూజియం ఆఫ్ ది పోయెట్ అల్ ఓకైలీలో మంత్ర ముగ్ధులను చేసే గతాన్ని తెలుసుకోండి, ఇది ఒక అద్భుతమైన వారసత్వ గృహం. దాని పూర్వ యజమాని, సుప్రసిద్ధ అరబిక్ క్లాసికల్ కవి ఓకైలీ జీవితం ను సందర్శకులకు వెల్లడిస్తుంది. అలాగే ఆయన రచనల కలెక్షన్ అన్వేషించవచ్చు.

## నెల్లూరులో వెస్ట్‌సైడ్ 234వ స్టోర్




ప్రముఖ వ్యాపార సంస్థ టాటాలో భాగమైన వెస్ట్సైడ్, ఫ్యాషన్ ఔత్సాహికులకు ఆనందాన్ని తీసుకు వచ్చే లక్ష్యంతో నెల్లూరులో తమ సరికొత్త స్టోర్ను ప్రారంభించింది. వెస్ట్సైడ్ రెడ్డీ లేట్, 16-1884 , కొత్త నెం 16-2434, శ్రీనివాస అగ్రహారం, మినీ బైపాస్ రోడ్, స్టోన్ హౌస్ పేట్ , నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524002, వద్ద ఉన్న ఈ స్టోర్ 26,462 చ.అ.లలో విస్తరించి ఉంది. ప్రతి క్షణం స్టైల్ను సులభతరం చేసే ఉద్దేశ్యంతో, ఇది దుస్తులు, ఉపకరణాలు, సౌందర్య సాధనాలు మరియు పాదరక్షలు , హోమ్ అంతటా వెస్ట్సైడ్ యొక్క విభిన్న బ్రాండ్లను కలిగి ఉంటుంది - ఇవన్నీ ఒకే ప్రదేశంలో సౌకర్యవంతంగా అందుబాటులో ఉంటాయి! ఈ కొత్త స్టోర్ అసాధారణమైన విలువతో వినియోగదారులకు సమకాలీన , ఆధునిక ఫ్యాషన్ ట్రెండ్లను సౌకర్యవంతమైన రీతిలో అందించాలనే బ్రాండ్ యొక్క లక్ష్యం ప్రతిబింబిస్తుంది. సరికొత్త ఫ్యాషన్లను హైలైట్ చేసే ఖచ్చితమైన ఏర్పాటుతో మరియు ఆహ్లాదకరమైన డిస్ప్లేలతో సౌకర్యవంతమైన షాపింగ్ అనుభవాన్ని అందించడానికి ఇది కట్టుబడి ఉంది. విలక్షణమైన శైలితో, బ్రాండ్ ఆవిష్కరణలను చేయటమే కాదు ప్రతి మూడు వారాలకు శుక్రవారం రోజున తమ కలెక్షన్ మారుస్తుంది.

**మాస్టర్చెఫ్ ఇండియా తెలుగులో చెఫ్ గుంటాస్ సేథీ మార్గదర్శకత్వం :** మాస్టర్చెఫ్ ఇండియా తెలుగు వంటగదిలో అద్భుతమైన ట్విస్ట్ కోసం సిద్ధంగా ఉండండి! తాజా ఛాలెంజ్లో, ఈయూ 'మోర్ దెన్ ఫుడ్' ప్రచారానికి ఆహార అంబాసిడర్గా పేరుగాంచిన లీకార్డాన్ బ్లూ -శిక్షణ పొందిన పాటిసెరి చెఫ్ గుంటాస్ సేథీ మార్గదర్శకత్వంలో మా నైపుణ్యం కలిగిన గృహిణులు వారి ప్రారంభ ప్రోటీన్ టైమ్ వేలం సవాలును ఎదుర్కొన్నారు. దక్షిణ భారతదేశపు పాకశాల నుండి నాలుగు క్లాసిక్ నుండి నాలుగు కూరలలో ఒకదాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా హోమ్ కుక్లు తమ ప్రయాణాన్ని ప్రారంభించారు, ప్రతి ఒక్కరు వారి పాక నైపుణ్యాన్ని వెలిగించడానికి అద్భుతమైన రుచులను అందించడంలో నిమగ్నమయ్యారు. ఏది ఏమైనప్పటికీ, అతిథి చెఫ్ గుంటాస్ ట్విస్ట్: రసభరితమైన మాంసాహారం నుండి సున్నితమైన సముద్రపు ఆహారం వరకు వారి ఎంపిక ప్రోటీన్ కోసం వేలంను ప్రవేశపెట్టినప్పుడు నిజమైన ఉత్సాహం ఏర్పడింది: ఈ ఉత్తేజకరమైన బిడ్డింగ్ వార్లో ఇంటి కుక్లు తమ విలువైన వంట సమయాన్ని మార్చుకుని వారు ఎక్కువగా కోరుకునే పదార్థాన్ని గెలుచుకున్నారు. వారు ఎంపిక చేసుకున్న ప్రోటీన్లు, కూరలు మరియు టిక్కింగ్ క్లాక్తో, న్యాయనిర్ణేతల అంగిలిని ఆకర్షించే మరియు వారి ప్రశంసలను సంపాదించే వంటకాలను రూపొందించే లక్ష్యంతో ఇంటి కుక్లు ఉత్కంఠభరితమైన పాక ప్రయాణాన్ని ప్రారంభించారు. సుగంధ ద్రవ్యాల సువాసన గాలిని నింపుతుంది మరియు పాన్ల సిజ్లు వంటగదిలో ప్రతిధ్వనిస్తుండగా, నైపుణ్యం, సృజనాత్మకత మరియు పాక కళాత్మకత యొక్క అద్భుతమైన ప్రదర్శనకు వేదిక సిద్ధమైంది. ప్రోటీన్ టైమ్ వేలం ఛాలెంజ్లో ఏ వంటకం గెలుస్తుందో తెలుసుకోవడానికి, వంటగదిలో జరిగే అద్భుతాన్ని చూసేందుకు ప్రతి సోమవారం నుండి శుక్రవారం వరకు మధ్యాహ్నం 1 గంటలకు మాస్టర్చెఫ్ ఇండియా తెలుగును ట్యూన్ చేయండి!

## టివోల్ట్ ఎలక్ట్రిక్ వెహికల్స్ నుంచి మోంట్రా ఎలక్ట్రిక్ బ్రాండ్ ఈ-ఎస్సీవీలు



చెన్నై: మురుగప్ప గ్రూప్ వెంచర్, టీఐ క్లీన్ మొబిలిటీ అనుబంధ సంస్థ అయిన టివోల్ట్ ఎలక్ట్రిక్ వెహికల్స్ రాబోయే నెలల్లో తమ ఈ-ఎస్సీవీని ఆవిష్కరించే ప్రణాళికల్లో ఉంది. ఈ-ఎస్సీవీ ఆవిష్కరణతో సంస్థ చిన్న ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాల విభాగంలోకి అడుగుపెట్టినట్లవుతుంది. అధునాతన టెక్నాలజీ, విశిష్టమైన డిజైన్, పటిష్టమైన పనితీరు, దీర్ఘకాలం మన్నే నాణ్యతతో ఈ వాహనం, భారతదేశ మిడ్-మైల్, లాస్ట్-మైల్ మొబిలిటీ విభాగాల్లో గణనీయంగా మార్పులు తేగలదు. ట్యూబ్ ఇన్వెస్ట్మెంట్స్ ఆఫ్ ఇండియా (టీఐ)కి అనుబంధ సంస్థగా 2022 ఫిబ్రవరిలో ఏర్పాటైన టీఐసీఎంపీఎల్, స్వచ్ఛ మొబిలిటీ సొల్యూషన్స్ను అందించేందుకు కట్టుబడి ఉంది. తమ నాలుగో ఈవీ ప్లాట్ఫాంగా ఈ-ఎస్సీవీలను ప్రవేశపెట్టడం ద్వారా కంపెనీలు మరియు లాజిస్టిక్స్ సంస్థల ఇంటర్సిటీ, ఇంట్రాసిటీ, లాస్ట్-మైల్ అవసరాలకు అనుగుణంగా పూర్తి స్థాయి మొబిలిటీ సొల్యూషన్స్ సంస్థగా టీఐసీఎంపీఎల్ నిలుస్తుంది. పర్యావరణ అనుకూల మొబిలిటీ సొల్యూషన్స్ను రూపొందించడంలో మాకు గల నిబద్ధతను మోంట్రా ఎలక్ట్రిక్ చాటిచెబుతుంది.

భారతదేశంతో పాటు అంతర్జాతీయంగా కూడా ప్రస్తుతం విద్యుత్ వాహనాల పరిశ్రమలో చాలా ఆసక్తికరమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఉత్పత్తిని తీర్చిదిద్దేందుకు మేము ఎంతో కీలకమైన వనరులను, సమయాన్ని వెచ్చించాము. రాబోయే నెలల్లో దీన్ని ఆవిష్కరించిన తర్వాత కస్టమర్ల స్పందన తెలుసుకోవాలని ఆసక్తిగా ఉన్నాం. మా కస్టమర్లు, వ్యాపారానికి ప్రయోజనం చేకూర్చే ఉత్పత్తులు, సొల్యూషన్స్ అందించాలనేది మోంట్రా ఎలక్ట్రిక్ లక్ష్యం. ప్రస్తుతం మేము నాలుగు ప్లాట్ఫామ్స్ను అభివృద్ధి చేస్తున్నాం. ఎంహెచ్సీవీ ట్రక్, ఈవీ త్రీ-వీలర్లు ఇప్పటికే మార్కెట్లో ఉన్నాయి. రాబోయే మా చిన్న కమర్షియల్ వెహికల్ (ఎస్సీవీ) ప్లాట్ఫాం చాలా ఆసక్తికరంగా ఉండనుంది.

## వీక్షకుల కోసం టాటా ప్లే మరియు అమెజాన్ ప్రైమ్‌ల భాగస్వామ్యం

టాటా ప్లే షిప్పింగ్, షాపింగ్ ప్రయోజనాలతో పాటు, ఆయా స్క్రీన్ల వ్యాప్తంగా డీటీహెచ్ మరియు బింజ్ ప్యాక్లలో భాగంగా ప్రైమ్ లైట్ సబ్స్క్రిప్షన్ను అందిస్తుంది టాటా టాటా ప్లే డీటీహెచ్లో నెలకు రూ.199తో టాటా ప్లేతో ప్రైమ్ లైట్ టీవీ ప్యాక్లపై అందుబాటులో ఉంది టాటా ప్లే బింజ్లో వీక్షకులు నెలకు రూ.199తో ప్రారంభమయ్యే కొత్త ప్యాక్ల ద్వారా టాటా ప్లేతో పాటు మరో 6 ఓటీటీ యాప్లతో ప్రైమ్ లైట్ని వీక్షించవచ్చు. ప్రముఖ కంటెంట్ పంపిణీ ప్లాట్ఫారమ్ టాటా ప్లే, అమెజాన్ ప్రైమ్తో భాగస్వామ్యాన్ని కుదుర్చుకోవడం ద్వారా, టాటా ప్లే డిటిహెచ్, టాటా ప్లే బింజ్ వినియోగదారులకు ప్రైమ్ వీడియో బ్లాక్బస్టర్ కంటెంట్ని వీక్షించేందుకు అవకాశాన్ని కల్పిస్తోంది. టాటా ప్లే డీటీహెచ్ చందాదారులు ఇప్పుడు నెలకు రూ.199 నుంచి ప్రారంభమయ్యే మల్టీ ప్యాక్ల నుంచి తమకు కావలసిన కంటెంట్ను ఎంచుకోవచ్చు. ఇవి టాటా ప్లేలో ప్రైమ్ లైట్తో పాటు వారికి ఇష్టమైన వేర్వేరు టీవీ ఛానెల్లను అందిస్తాయి.

అదనంగా, టాటా ప్లే బింజ్ చందాదారులు వివిధ ధరలలో 30+ ఇతర ప్రజాదరణ పొందిన యాప్లతో పాటు ప్రైమ్ లైట్ని వీక్షించవచ్చు. నెలకు రూ.199తో, వినియోగదారులు 33 యాప్ల జాబితా నుంచి ప్రైమ్ లైట్తో సహా 6 ఓటీటీ యాప్లకు సభ్యత్వం పొందవచ్చు లేదా ప్రైమ్ లైట్తో సహా మొత్తం 33కి నెలకు రూ.349 చొప్పున సభ్యత్వాన్ని పొందవచ్చు. టాటా ప్లే బింజ్ నుంచి కొత్త ధర ప్లాన్లు వారి సొంత ఓటీటీ ప్యాక్లను ఎంపిక చేసుకునేందుకు తన ప్రేక్షకులకు ఎంపిక స్వేచ్ఛను అందిస్తుంది. టాటా ప్లే బింజ్లో 30+ జాతీయ, అంతర్జాతీయ మరియు ప్రాంతీయ యాప్లలోకి ప్రైమ్ వీడియో జోడింపు, భాషలు, జానర్లు




మరియు పరికరాలలో ఒకే అనుకూలమైన ప్రదేశంలో కంటెంట్ను మరింత ఆనందదాయకమైన అనుభవంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. టాటా ప్లే, ప్రైమ్ వీడియోల మధ్య ఈ విస్తృతమైన భాగస్వామ్యం ద్వారా వీక్షకులకు సమగ్ర వినోదాన్ని అందించేందుకు అవకాశం కలుగుతుంది. పంచాయిత్, మీర్జాపూర్, ది ఫ్యామిలీ మ్యాన్, ధూత, ఇన్స్పెక్టర్ రిషి, ఫర్జీ, దహాద్, మేడ్ ఇన్ హెవెన్, ఇండియన్ పోలీస్ ఫోర్స్, సుజల్ ది వోర్టెక్స్, దిల్ దోస్తీ డైలమా, పోచర్, తదితరాలతో పాటు పఠాన్, జైలర్, పొన్నియిన్ సెల్వన్ మరియు , రాకీ ఔర్ రాణి కి ప్రేమ్ కహానీ, టైగర్ 3, కాంతారా, మస్త్ మే రెహ్నే కా, మజా మా, బవాల్, పిప్పా, కెప్టెన్ మిల్లర్, తేరీ బాతో మే ఐసా ఉల్జా జియా వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు, ఫాలౌట్, సిటాడెల్, ది లార్డ్ ఆఫ్ ది రింగ్స్: ది రింగ్స్ ఆఫ్ పవర్ , ది ఐడియా ఆఫ్ యు, ది బాయ్స్, జాక్ ర్యాన్, రీచర్ తదితర అంతర్జాతీయ సిరీస్లు ఇందులో ఉన్నాయి. అత్యంత ప్రజాదరణ పొందిన ఒరిజినల్ సిరీస్లతో సహా ప్రైమ్ వీడియోలో అద్భుతమైన షోలు, సినిమాల పూర్తి ఎంపికను వినియోగదారులు ఆస్వాదిస్తారని నిర్ధారిస్తుంది. ఇది ప్రైమ్ ఎక్స్క్లూజివ్ డీల్స్, అమెజాన్లో అర్హత ఉన్న ఉత్పత్తులపై ఉచిత షిప్పింగ్కు అదనంగా వీటిని అందిస్తుంది.

ఒకవైపు, టాటా ప్లే అందిస్తున్న విస్తృత కంటెంట్ పంపిణీ నెట్వర్క్, అమెజాన్ ప్రైమ్ విస్తరణను కొత్త ప్రేక్షకుల ఆయా విభాగాలకు విస్తరించడంలో సహాయపడుతుంది. మరోవైపు, ప్రైమ్ వీడియో అందుబాటు టాటా ప్లే బింజ్ను మరింత బలవంతపు ప్రతిపాదనగా చేస్తుంది అని వినూత్నమైన ఈ భాగస్వామ్యం గురించి టాటా ప్లే సీఈఓ మరియు మేనేజింగ్ డైరెక్టర్ హరిత్ నాగ్పాల్ పేర్కొన్నారు.

## రియల్మీ జిటి 6టి టాప్ పెర్ఫార్మింగ్

న్యూ ఢిల్లీ : రియల్ మీ అత్యంత నమ్మకమైన స్మార్ట్ఫోన్ సరఫరా దారి వస్తున్న పరికరాన్ని ప్రకటించింది. మే 22 న కొత్త రియల్ మీ జి టి 6 టి లాంచ్ కి సిద్దంగా ఉంది. ఈ విభాగంలో ఒక అగ్ర ప్రదర్శకుడిగా రియల్ మీ జి టి 6 టి ఎనలేని పనితీరు ని ఆఫర్ చేస్తూ వినియోగదారుని అనుభవాన్ని పెంచడానికి మంచి పనితీరు ని ప్రదర్శించడానికి వినియోగదారులకి ఒక మంచి ఎంపిక. ఇది మధ్య అగ్ర స్థాయి పనితీరు ని అందించే ఒక ఫ్లాగ్ షిప్ స్థాయి స్మార్ట్ఫోన్. జి టి సిరీస్ శక్తివంతమైన పనితీరు, ఉన్నతమైన డిజైన్ మరియు రాజీలేని ప్రీమియం అనుభవానికి పర్యాయపదంగా జి టి తో రియల్ మీ యొక్క సాంకేతిక నైపుణ్యానికి జి టి శ్రేణి చాలా కాలంగా సారాంశంగా ఉంది. జి టి 6 టి తో, కస్టమర్ అంచనాలను మించిన అత్యాధునిక పరికరాలను అందించగల సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి రియల్ మీ సిద్ధంగా ఉంది. రియల్ మీ జి టి 6 టి అనేది భారత దేశం యొక్క మొట్టమొదటి స్మార్ట్ఫోన్. ఇది అత్యాధునిక స్నాప్డ్రాగన్ఎ 7+ జెన్ 3 చిప్సెట్ను కలిగి ఉంది. దాని బోల్డ్ డిజైన్ మరియు అసాధారణమైన పనితీరుతో శ్రేష్ఠతను పునర్నిర్వచించింది. 1.5 ఎం యొక్క ఆకట్టుకునే అన్టు అన్టు బెంచ్మార్క్ స్కోర్ను కలిగి ఉంది. జి టి 6 టి వినియోగదారులను సృష్టించడానికి, అన్వేషించడానికి మరియు సజావుగా




కనెక్ట్ అవ్వడానికి అధికారాన్ని ఇస్తుంది. దాని ప్రత్యేకమైన మరియు ప్రీమియం నానో డిజైన్ మరియు నానో-స్థాయి అద్దం కోటింగ్ టెక్నాలజీ డిస్ప్లే యొక్క ఆకృతి, ప్రకాశాన్ని మరియు సంతృప్తతను మెరుగుపరుస్తాయి, ఫలితంగా పరిశ్రమ లో ముఖ్యమైన మృదువైన, ప్రకాశవంతమైన ఉపరితలం ఏర్పడుతుంది. రియల్ మీ తో యమజాన్ యొక్క బలమైన సంబంధాన్ని బాలపరచడానికి చేసే కఠినమైన అడుగులో రియల్ మీ జి టి 6 టి ముఖ్యంగా రియల్ మీ యొక్క సొంత వెబ్సైట్ మరియు ఆఫ్లైన్ స్టోర్స్ లో తో పాటు ఈ కామర్స్ యొక్క పెద్ద వేదిక మీద అందుబాటులో ఉంటుంది. ఇది జి టి సిరీస్ చరిత్ర లో ఈ లైన్ అప్ నుంచి కొత్త పరికరాన్ని మొట్టమొదటి సారి యమజాన్ లో అమ్మబడుతుంది మరియు దీని ద్వారా ముఖ్యమైన మైలురాయి ని సృష్టిస్తుంది . యమజాన్ డాట్ ఇన్ లో మేము ఎప్పుడూ ఆధునిక మరియు గొప్ప ఉత్పత్తులతో మా వినియోగదారులని సంతోషపరిచడానికి కొత్త మార్గాలను వెతుకుతూ ఉంటాము. రియల్ మీ జి టి 6 టి అనేది ఆధునిక మరియు గొప్ప నాణ్యత కలిగిన ఉత్పత్తులని వినియోగదారులకి అందించడానికి మా నిరంతరాయ కృషి కి ఒక తార్కాణం. మా విస్తృత ఎంపిక ద్వారా మరియు ఎలాంటి అవాంతరాలు లేని షాపింగ్ అనుభవం ద్వారా మేము ఇది రియల్ మీ యొక్క ఆధునిక ఆఫరింగ్ అని చెప్పడానికి మేము ఆత్మ విశ్వాసం తో ఉన్నాము. ఇది మధ్య అగ్ర విభాగంలో భారత వినియోగదారుల అనుభవాలను బలంగా ప్రతిధ్వనిస్తుంది. రియల్ మీ యొక్క కొత్త లాంచ్ కొరకు మరియు యమజాన్ డాట్ ఇన్ ని భాగస్వామ్య ఎంపికగా ఎంచుకున్నందుకు మేము మొత్తం బ్రాండ్ కి శుభాభినంధలు తెలియజేస్తున్నాము, ఇది జి టి 6 టి ని దేశంలో ఉన్న దుకాణదారులకి జి టి 6 టి అందుబాటులో ఉంచుతుంది అని యమజాన్ ఇండియా, వైర్లెస్ మరియు గృహ వినోద డైరెక్టర్ రంజిత్ బాబు అన్నారు.

## ఫ్రాన్స్‌లో ఫస్ట్-ఆఫ్-ఇట్స్-కైండ్ హ్యూమన్- సెంట్రిక్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు



కొత్త ఏఐ కేంద్రం పారిస్లోని లా డిఫెన్స్ ప్రాంతంలో రాబోయే టిసిఎ స్పేస్పోర్ట్లో ఉంటుంది, ఇది జూన్ 2024లో ప్రారంభించబడుతుంది, ఇది ఆమ్స్టర్డామ్, లండన్, న్యూయార్క్, పిట్స్బర్గ్ తర్వాత టిసిఎస్ గ్లోబల్ పేస్ నెట్వర్క్లో 7వ సౌకర్యంగా మారింది. టొరంటో మరియు టోక్యో. పారిస్లోని టిసిఎస్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ టిసిఎస్ గ్లోబల్ ఎకోసిస్టమ్ ఆఫ్ స్టార్టప్స్, అకాడెమియా మరియు రీసెర్చ్ ఆర్గనైజేషన్లను ఫ్రెంచ్ కంపెనీలకు అత్యుత్తమ గ్లోబల్ సామర్థ్యాలను తీసుకురావడానికి ఉపయోగపడుతుంది.

పారిస్ : ఐటి సేవలు, కన్సల్టింగ్ మరియు వ్యాపార పరిష్కారాలలో గ్లోబల్ లీడర్ అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ గ్లోబల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ప్రెసిడెంట్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ హోస్ట్ చేసిన ఛూజ్ ఫ్రాన్స్ సమ్మిట్ సందర్భంగా పారిస్లో ఎక్సలెన్స్. ఈ సమ్మిట్కు టాటా సన్స్ చైర్మన్ శ్రీ ఎన్. చంద్రశేఖరన్ సహా 300 మంది గ్లోబల్ సీఈఓలు హాజరయ్యారు. ఇల్-డి-ఫ్రాన్స్ రీజియన్ రీజినల్ కౌన్సిల్ ప్రెసిడెంట్ వాలెరీ పెక్రెస్ మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం ప్రపంచ కేంద్రాలలో పారిస్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోంది. టిసిఎస్ద్వారా ఈ కొత్త పెట్టుబడిని చూసి మేము సంతోషిస్తున్నాము, ఇది మా విద్యార్థులు మరియు నిపుణులకు కొత్త అవకాశాలను అభివృద్ధి చేయడానికి మరియు అందించడానికి మేము చూస్తున్న ఏఐ పర్యావరణ వ్యవస్థను పెంచుతుంది. జూన్లో ఈ కేంద్రాన్ని ప్రారంభించాలని నేను ఎదురుచూస్తున్నాను. అని అన్నారు. టిసిఎస్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ డాక్టర్ హారిక్ విన్ మాట్లాడుతూ, దేశంలో ఉన్న ఏఐ నైపుణ్యాలను పెంచడం, ఫ్రెంచ్ ఆర్థిక వ్యవస్థలో ఏఐ యొక్క స్వీకరణను వేగవంతం చేయడం మరియు మిగిలిన దేశాలకు ప్రయోజనం చేకూర్చే ప్రపంచ సామర్థ్యాలను ఇక్కడ అభివృద్ధి చేయడం ఈ సమయం యొక్క అవసరం. ప్రపంచం. ప్యారిస్లోని మా కొత్త ఏఐ కేంద్రం ఈ రంగాలలో చాలా వాటిపై దృష్టి సారిస్తుంది, వీటిలో ప్రతిభను అభివృద్ధి చేయడం మరియు డిజైన్ కోసం ఫ్రాన్స్ కలిగి ఉన్న ప్రపంచ ప్రఖ్యాత సంస్కృతిని దాని ఫ్యాషన్, లగ్జరీ సెక్టార్ మరియు మ్యూజియంలలో ప్రతిబింబిస్తుంది అన్నారు.

## పియర్‌సన్ పిటిఈ భాగస్వాముల సమావేశం

హైదరాబాద్ : ప్రపంచంలోని ప్రముఖ లెర్నింగ్ కంపెనీ అయిన పియర్సన్ హైదరాబాద్లో తమ ప్రత్యేక భాగస్వాముల సమావేశాన్ని నిర్వహించింది మరియు రాష్ట్రంలో పియర్సన్ టెస్ట్ ఆఫ్ ఇంగ్లీష్కో సంబంధించి వృద్ధి ప్రణాళికలను ఆవిష్కరించింది. బ్రిటీష్ డిప్యూటీ హై కమీషనర్ హైదరాబాద్, గారెత్ విన్ ఓవెన్ సమక్షంలో 110 కు పైగా భాగస్వాములు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కీలక భాగస్వాములు, వాటాదారులు మరియు పరిశ్రమ నాయకులు కలిసి వ్యూహాత్మక సహకారాన్ని చర్చించారు. అసాధారణమైన కస్టమర్ సేవ, సమగ్ర శిక్షణా కార్యక్రమాలు , మార్కెట్ పోకడలు మరియు అవకాశాల గురించి అవగాహన పెంచడం ద్వారా భాగస్వామి పర్యావరణ వ్యవస్థను విస్తరించడంపై దృష్టి కేంద్రీకరించబడింది. ఈ సమావేశం మరింత వృద్ధి మరియు విజయాన్ని సాధించడానికి భాగస్వాములను శక్తివంతం చేసే దిశగా గణనీయమైన పురోగతిని లక్ష్యంగా చేసుకుంది. రాష్ట్రంలో ఇంగ్లీష్ ప్రావీణ్యానికి సంబంధించి ప్రాధాన్య పరీక్షగా పియర్సన్ టెస్ట్ ఆఫ్ ఇంగ్లీష్ (పిటిఈ) వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ సంవత్సరం ప్రారంభంలో, పియర్సన్ కెనడా ఎకనామిక్ మైగ్రేషన్ కోసం దాని సరికొత్త ఆంగ్ల భాషా ప్రావీణ్య పరీక్ష అయిన పిటిఈ కోర్ కోసం బుకింగ్లను ప్రారంభించినట్లు ప్రకటించింది.

దీనితో పాటుగా, అన్ని కెనడా స్టూడెంట్ డైరెక్ట్ స్ట్రీమ్ (ఎస్ డి ఎస్ ) వీసా దరఖాస్తుల కోసం పిటిఈ అకడమిక్ని ఐఆర్సిసి ఆమోదించిన ఇంగ్లీష్ ప్రావీణ్యత పరీక్షగా ఆగస్టు 2023 నుండి ఆమోదించింది - ఇది ఇప్పటికే కెనడాలోని 97 శాతం కంటే ఎక్కువ విశ్వవిద్యాలయాలు మరియు 95 శాతం కళాశాలలచే గుర్తించబడింది. యుకె , ఆస్ట్రేలియన్ మరియు న్యూజిలాండ్ ప్రభుత్వాలు కూడా అన్ని వీసా దరఖాస్తుల కోసం పిటిఈ పరీక్షలను అంగీకరిస్తున్నాయి. పిటిఈ అకడమిక్ను 100 శాతం ఆస్ట్రేలియన్, న్యూజిలాండ్ మరియు ఐరిష్ విశ్వవిద్యాలయాలు మరియు 99 శాతం యుకె విశ్వవిద్యాలయాలు కూడా ఆమోదించాయి. బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ హైదరాబాద్, గారెత్ విన్ ఓవెన్ మాట్లాడుతూ, భారత దేశంలో గత 30 సంవత్సరాలుగా విద్యలో గణనీయమైన మార్పును పియర్సన్ తీసుకువస్తోంది. యుకె కమ్యూనిటీ ఇన్ ఇండియా నెట్వర్క్ కూడా విద్యా రంగంలో చాలా గొప్ప పని చేస్తుంది. మరియు నేను, విద్య యొక్క శక్తిపై అపారమైన విశ్వాసం ఉన్నందున, హైదరాబాద్లో జరిగిన పియర్సన్ కార్యక్రమంలో మాట్లాడటం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు.



## జీ తెలుగు సూపర్ జోడీ

### విజేతలు శ్రీసత్య-సంకేత్




హైదరాబాద్ : జీ తెలుగు సెలెబ్రిటీ డాన్స్ రియాలిటీ షో సూపర్ జోడీ గ్రాండ్ ఫినాలేతో ముగిసింది. ఎనిమిది సెలబ్రిటీ జంటలు సీజన్ మొత్తం తమ అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. గత వారాంతంలో ప్రతిష్టాత్మక టైటిల్ కోసం హోరాహోరీగా సాగిన పోటీ ముగిసింది. మే 12న ప్రసారమైన సూపర్ జోడీ ఫినాలేలో ఫైనల్కి చేరిన అందరూ అద్భుత ప్రదర్శనలతో టైటిల్ దక్కించుకునేందుకు పోటీపడ్డారు. గట్టి పోటీ అనంతరం న్యాయనిర్ణేతలు డైనమిక్ జోడీ శ్రీ సత్య, సంకేత్ను విజేతలుగా ఎంపిక చేశారు. తమ అద్భుత ప్రదర్శనలతో జడ్జిలతోపాటు ప్రేక్షకులను మెప్పించిన వీరిని విజేతలుగా ప్రకటించారు. షో ఆరంభం నుంచీ అంకితభావంతో శ్రమించిన శ్రీ సత్య, సంకేత్ సూపర్ జోడీ ట్రోఫీని సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజేత శ్రీసత్య మాట్లాడుతూ సూపర్ జోడీ టైటిల్ గెలవడం ఒక కల లాంటిది. ప్రొఫెషనల్ డ్యాన్సర్ని కాకపోయినా, సంకేత్ ఎనర్జీకి సరిపోయేందుకు చాలా కష్టపడ్డాను. టైటిల్ దక్కించుకోవడానికి అందరూ చాలా కష్టపడ్డారు. చివరకు పోటీ చాలా కష్టతరమైంది. ఈ ప్రయాణం నా ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని పెంచింది, ఈ మరచిపోలేని అనుభవానికి జీ తెలుగు ఛానల్కు రుణపడి ఉంటాను. సూపర్ జోడీ ప్రేక్షకులను అలరించడమే కాకుండా సెలబ్రిటీలు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఒక వేదికను కల్పించింది. ఆకట్టుకునే, వినూత్నమైన కార్యక్రమాలను ప్రేక్షకులకు అందించడంలో జీ తెలుగు నిబద్ధతను ఈ షో విజయం మరోసారి రుజువు చేసింది.

## ఇండియా ఇంటర్నేషనల్ బులియన్ ఎక్స్ఛేంజ్ ట్రేడింగ్ కమ్ క్లియరింగ్ మెంబర్‌గా ఎస్‌బిఐ





ముంబై : దేశంలోని అతిపెద్ద వాణిజ్య బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇండియా ఇంటర్నేషనల్ బులియన్ ఎక్స్ఛేంజ్లో ట్రేడింగ్ కమ్ క్లియరింగ్ మెంబర్గా మారిన మొదటి బ్యాంక్గా గుర్తింపు పొందినట్లు ప్రకటించింది. ఇండియా ఇంటర్నేషనల్ బులియన్ ఎక్స్ఛేంజ్ అనేది విలువైన లోహాల వ్యాపారం కోసం ప్రపంచ-స్థాయి ప్లాట్ఫారమ్ను ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన దూరదృష్టితో కూడిన చొరవ. ఇండియా ఇంటర్నేషనల్ బులియన్ ఎక్స్ఛేంజ్ మొదటి ట్రేడింగ్ కమ్ క్లియరింగ్ మెంబర్గా అవతరించడం ద్వారా, భారతదేశ ఆర్థిక మార్కెట్ల భవిష్యత్తుగా గిఫ్ట్ సిటీని రూపొందించడంలో కీలకమైన ప్లేయర్గా తన స్థానాన్ని బలపరుస్తుంది. ఈ అభివృద్ధిపై, దినేష్ ఖరా, ఎస్బిఐ చైర్మన్, ఐఎఫ్ఎస్సి గిఫ్ట్ సిటీని ప్రపంచ స్థాయి ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి తన అచంచలమైన నిబద్ధతను వ్యక్తం చేస్తూ, భారతదేశంలో ప్రముఖ ఆర్థిక సంస్థగా, బ్యాంకింగ్లో విప్లవాత్మక మార్పులు చేయడంలో ఎస్బిఐ నిలకడగా ముందంజలో ఉంది. ప్రకృతి దృశ్యం. ఈ దశ భారత బులియన్ మార్కెట్లో మార్పును సూచిస్తుంది, బులియన్ ట్రేడింగ్ మార్కెట్లో పారదర్శకత, సామర్థ్యం మరియు ప్రాప్యతను అందిస్తుంది మరియు ఈ ముఖ్యమైన మైలురాయి ఆర్థిక రంగంలో ఆవిష్కరణ మరియు శ్రేష్ఠతకు యొక్క నిబద్ధతను పటిష్టం చేస్తుంది.

## ఇన్-ఆర్బిట్ థర్డ్-పార్టీ లయబిలిటీ ఇన్సూరెన్స్‌ను ప్రారంభించిన టాటా ఏఐజి




ముంబై భారతదేశంలోని ప్రముఖ సాధారణ బీమా ప్రొవైడర్ టాటా ఏఐజి , పెరుగుతున్న ఉపగ్రహ అవసరాలను తీర్చడానికి క్లిష్టమైన ఆర్థిక రక్షణను అందించడానికి భారతదేశపు మొట్టమొదటి శాటిలైట్ ఇన్-ఆర్బిట్ థర్డ్-పార్టీ లయబిలిటీ ఇన్సూరెన్స్ పాలసీని ప్రారంభించినట్లు ఈరోజు ప్రకటించింది. భారతీయ అంతరిక్ష రంగంలో తయారీదారులు మరియు ఆపరేటర్లు. టాటా ఏఐజి శాటిలైట్ ఇన్-ఆర్బిట్ థర్డ్-పార్టీ లయబిలిటీ ఇన్సూరెన్స్, అంతర్జాతీయ ప్రమాణాలు మరియు ఉత్తమ అభ్యాసాలకు అనుగుణంగా, కక్ష్యలో ఉపగ్రహానికి సంబంధించిన సంఘటన జరిగినప్పుడు, థర్డ్-పార్టీ శరీర గాయం మరియు థర్డ్-పార్టీ ప్రాపర్టీ డ్యామేజ్ కోసం సమగ్ర కవరేజీని అందిస్తుంది. భారతీయ అంతరిక్ష పరిశ్రమ అద్భుతమైన వృద్ధిని సాధిస్తోంది, అంచనా వేసిన మార్కెట్ పరిమాణం పది బిలియన్లకు చేరుకుంది. అంతరిక్ష ప్రయోగాల ప్రైవేటీకరణతో, భారతదేశం తన గ్లోబల్ లాంచ్ మార్కెట్ వాటాలో ఐదు రెట్లు పెరుగుదలను లక్ష్యంగా పెట్టుకుంది, 2032 నాటికి 47.3 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేసింది. ఉపగ్రహ ప్రయోగాలలో ఈ పెరుగుదల బలమైన రిస్క్ మేనేజ్మెంట్ పరిష్కారాలు అవసరం. టాటా ఏఐజి జనరల్ ఇన్సూరెన్స్ కమర్షియల్ బిజినెస్ ప్రెసిడెంట్ సుశాంత్ సరిన్ మాట్లాడుతూ, భారతదేశంలో శాటిలైట్ ఇన్సూరెన్స్ కవర్ను అందిస్తున్న మొదటి ప్రైవేట్ బీమా సంస్థగా మేము థ్రిల్గా ఉన్నాము. సాంప్రదాయ మరియు అభివృద్ధి చెందుతున్న రంగాలలో సమగ్ర రిస్క్ మేనేజ్మెంట్ సొల్యూషన్లను అందించాలనే మా దృష్టితో ఈ చొరవ సంపూర్ణంగా సరిపోతుంది. ఈ వినూత్న ఉత్పత్తి భారతీయ అంతరిక్ష రంగంలో శాటిలైట్ తయారీదారులు మరియు ఆపరేటర్ల పెరుగుతున్న అవసరాలను తీరుస్తుంది, ముఖ్యంగా ఇటీవలి సౌర తుఫాను నేపథ్యంలో అంతరిక్ష నౌకను కక్ష్యలో ఉంచడం ద్వారా ఎదురయ్యే సంభావ్య ప్రమాదాలను హైలైట్ చేస్తుంది. ఇది భారతీయ శాటిలైట్ కంపెనీలను మరింత ఆత్మవిశ్వాసంతో పనిచేయడానికి మరియు దేశం యొక్క అంతరిక్ష ప్రయాణ ఆశయాలకు దోహదపడుతుందని మేము విశ్వసిస్తున్నామన్నారు.

## ఈ ఆస్తమా అవగాహన – సంరక్షణ




అధిక మరణాల రేట్లు మరియు రాజీపడిన జీవన ప్రమాణాల ప్రజారోగ్య సవాళ్ల మధ్య, సమర్థవంతమైన ఆస్తమా నిర్వహణ యొక్క ప్రాముఖ్యత తీవ్ర దృష్టికి వస్తుంది. ఈ సంవత్సరం ప్రపంచ ఆస్తమా దినోత్సవం థీమ్, ఆస్తమా ఎడ్యుకేషన్ ఎంపవర్స్, ఉబ్బసం నిర్వహణ మరియు రోగి ఫలితాలను మెరుగుపరచడంలో జ్ఞానం యొక్క కీలక పాత్రను నొక్కి చెబుతుంది. ఆస్తమా కారణంగా ప్రాబల్యం మరియు వైకల్యం-సర్దుబాటు చేసిన జీవిత సంవత్సరాల్లో భారతదేశం 1 స్థానంలో ఉండటంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా మొత్తం ఆస్తమా సంబంధిత మరణాలలో 42% మందితో పాటు, ఈ సంవత్సరం థీమ్ ఈ క్లిష్టమైన సమస్యను పరిష్కరించడానికి జాతీయ స్థాయి సమీకరణ యొక్క ఆవశ్యకతను పెంచుతుంది. విజయవాడలోని పల్మనాలజిస్ట్ డా.ఎస్.సూర్యప్రకాష్, విద్య సాధికారత ప్రాముఖ్యత గురించి వ్యాఖ్యానిస్తూ, వాయుమార్గాలు ఇరుకైనవి, ట్రిగ్గర్లకు (దుమ్ము పురుగులు, పొగ, చల్లటి గాలి మొదలైనవి) మరియు గాలి మార్గాల్లో మార్పులకు సున్నితత్వం పెరగడం వంటి లక్షణాలతో కూడి ఉంటుంది. దీర్ఘకాలిక/దీర్ఘకాలిక వ్యాధి. నయం చేయలేకపోయినా, సకాలంలో రోగ నిర్ధారణ మరియు వైద్య జోక్యం ద్వారా దీనిని నియంత్రించవచ్చు.

అయినప్పటికీ, ముఖ్యంగా ఇన్హేలేషన్ థెరపీ గురించిన అపోహలు, తరచుగా రోగులు వారి వైద్యుని సలహాను పాటించడంలో విఫలమవుతున్నారు. వాస్తవానికి, భారతదేశంలో కేవలం 23% మంది రోగులు మాత్రమే వారి పరిస్థితిని దాని అసలు పేరుతో పిలుస్తారు, మిగిలిన వారు జలుబు మరియు దగ్గు వంటి వాటిని సూచిస్తారు. అవగాహన పెంచడం ద్వారా, రోగులలో మాత్రమే కాకుండా విస్తృత సమాజంలో కూడా, మేము సకాలంలో రోగనిర్ధారణ మరియు సరైన నిర్వహణను నిర్ధారించగలము, చివరికి ఆస్తమా రోగులకు మెరుగైన ఆరోగ్య ఫలితాలకు దారి తీస్తుంది అన్నారు.

